డిఈవో శామ్యూల్ అత్యవసర బదిలీ ఆపాలి

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ఎమ్మెల్సీ ఓట్ల ప్రక్రియలో అధికార పార్టీ గోల్ మాల్ ను అడ్డుకుంటున్న జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ ను అక్రమంగా బదిలీ చేశారని వెంటనే ఆపాలని ఎఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు.కుల్లాయస్వామి,చిరంజీవి సంయుక్తంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లనమోదు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తున్న డీఈఓ శ్యాముల్ ను బదిలీ చేయడం దారుణమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఓటమి భయంతోనే నిజాయితీ ప్రదర్శించిన అధికారిని అక్రమ బదిలీ చేసిందని మండిపడ్డారు.ప్రభుత్వ ఉపాధ్యాయుల ఓట్లు అధికార వైసిపికి మద్దతుగా లేకపోవడంతో ప్రజా ప్రతినిధులు ఇంతటి దారుణానికి పాల్పడ్డారని ఘాటుగా వ్యాఖ్యానించారు.ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో డబ్బు ఒప్పందం కుదుర్చుకొని బోగస్ ఓట్లను ఎన్రోల్ చేయించాలనే అధికార పార్టీ ఎత్తుగడను డీఈఓ శ్యామ్యుల్ పసిగట్టారన్నారు.డీఈవో దొంగ ఓట్లను రిజెక్ట్ చేయడంతో ఆయనపై కక్ష గట్టి ఉద్దేశపర్వకంగా బదిలీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పోకడలపై టీచర్లు తీవ్ర వ్యతిరేకత చూపిస్తున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల ఓట్లు అధికార పార్టీ అభ్యర్థికి దక్కడం కష్టతరమే నని భావించిన ప్రజా ప్రతినిధులు ఎన్నికల్లో ఎలాగైనా తమ అభ్యర్థిని గెలిపించాలని దొడ్డిదారిని ఎంచుకున్నారని ఆరోపించారు.నకిలీ ఓట్ల దురాగతాన్ని డీఈఓ పసిగట్టి బోగస్ ఓట్లను రద్దు చేయడంతో డీఈఓ ఆయనపై కక్ష సాధిస్తున్నారని ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. తక్షణమే డీఈఓ శామ్యూల్ బదిలీని ఆపాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమా మహేష్, వంశీ,ఆనంద్,చిన్న,ఆనంద్,సిద్దు,శశి,తబ్రెష్,గోవర్ధన్,హరి, పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి శామిల్ బదిలీని ఆపాలని ఏపిటిఎఫ్ 1938రాష్ట్ర అద్యక్షులు హృదయరాజు, ఉపాద్యాయపక్షిమ రాయలసీమ కన్వీనర్ కులశేఖర్‌రెడ్డిలు శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ నాగలక్ష్మికి వినతిపత్రం అందించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అక్రమాలను అడ్డుకుంటున్నారని డిఈఓను బదిలీ చేశారని ఆరోపించారు. ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల నమోదు ప్రక్రియను పకడ్బందిగా నిర్వహిస్తున్న డిఈఓ శామిల్‌ను బదిలీ చేయడం దారుణమన్నాం బొమ్మనహాళ్ మండల ఏపిటిఎఫ్ 1938 అద్యక్షులు రామాంజినేయులు, విశ్వనాథ్‌రెడ్డి, రవీంద్ర, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల పంపిణీకి భూసేకరణ చేపట్టండి

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు అవసరమైన భూసేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్

ఎస్.నాగలక్ష్మి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ లు సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లా వ్యాప్తంగా 90 రోజుల్లో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ద్వారా అర్హులుగా గుర్తింపబడినప్పటికీ పట్టా పొందని దాదాపు 8000 మంది కోసం భూసేకరణ వీలైనంత తొందరగా పూర్తి చేయాలన్నారు. డీఆర్వో గాయత్రీ దేవి, ఆర్డీవోలు మధుసూదన్, నిశాంత్ రెడ్డి, జె.రవీంద్ర, మునిసిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, అన్ని మండలాల తహశీల్దార్లు, పట్టణాల మునిసిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

గాయడిన మహిళా కూలీ మృతి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని దర్గాహొన్నూరు గ్రామంలో గత రెండు రోజుల క్రితం 11కెవి విద్యుత్ వైరు తెగిపడి నలుగురు మహిళా కూలీలు అక్కడిక్కడే మృతి చెందగా ముగ్గురు బళ్లారి విమ్స్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయడిన ఆమిద్యాల లక్ష్మి(44)అనే మహిళా కూలీ బళ్లారి విమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంకాలం మృతి చెందింది. మృతిచెందిన లక్ష్మి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

బస్సు బోల్తా...తప్పిన పెను ప్రమాదం....

విశాలాంధ్ర-గుంతకల్లు: పట్టణంలోని కేసి. నారాయణ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల బస్సు శుక్రవారం కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం బెల్డోను గ్రామ సమీపంలో బోల్తా పడిన ఘటనలో విద్యార్థులకు పెను ప్రమా దం తప్పింది. స్థానికులు తెలిపిన మేరకు వివరాలు. కేసి నారాయణ పాఠశాల బస్సు యథావిధిగా కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం నుండి 30మంది విద్యార్థులతో బయలు దేరింది. ఐతే బెల్డోను గ్రామ సమీపంలో మరో వాహనం ఎదురు గా రావడంతో రోడ్డు అంచుగా వెళుతుండగా అక్కడ మట్టి ఉండ దంతో పక్కకు ఒరిగి బోల్తా పడింది. ఐతే ఒక్క విద్యార్థికి కూడా గాయాలు కాలేదు. దీంతో స్కూల్ యాజమాన్యంతో పాటు తల్లి దండ్రులు ఊపిరి పీల్చు కున్నారు.

ఫోటో స్టూడియో ప్రారంభం

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల కేంద్రంలో పోటో షాప్ రాజు నూతన ఫోటో స్టూడియో ను వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి వై. మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నవీన్ రెడ్డి, వేంకటరెడ్డి, లోకేష్ గౌడ్, దేశాయి సిద్దార్థ్ వలి, జె.చంద్ర, సి. చంద్ర, శీన, ఇమామ్ వెల్పమడగు శ్రీరాములు, మిత్రులు, దుబాయ్ శీన, భూమ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-గుంతకల్లు : గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుంతకల్లు పట్టణంలో 60 రోజుల నుండి కొనసాగిన కార్యక్రమంలో 29 సచివాలయాలను పూర్తిచేసుకుని 477 సమస్యలు అధికారులతో చర్చించి 106 సమస్యలను పరిష్కరించారని గుంతకల్లు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజవర్గంలో ఎటువంటి సమస్య అయినా తమ దృష్టికి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తీసుకురావాలని ప్రజలకు సూచించారు.

మహిమ లేదు మహత్యం లేదు

విశాలాంధ్ర-విడపనకల్లు: మండల కేంద్రంలో ప్రభుత్వ ఆదర్శ పాఠశాల యందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిత్య జీవితంలో మూఢనమ్మకాలు అనే అంశంపై అవగహన సదస్సు జరిగింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా. హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ పేదరికం, నిరక్షరాస్యత వలన చాలా మంది మూఢనమ్మకాలు పై అడుగులు వేస్తున్నారని, చదువుకున్నవారు సైతం దొంగ బాబాలను ఆశ్రయిస్తున్నారని, ప్రశ్నే ప్రగతి కి మార్గం అని, విద్యార్థి దశ నుండే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి పేర్కొన్నారు. మిమిక్రి కళాకారుల లింగమూర్తి. ప్రిన్సిపాల్ గంగాధర్, అధ్యాపకులు శశికళ తదితరులు పాల్గొన్నారు.

ఎంబిసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌కు పరామర్శ

విశాలాంధ్ర-ఉరవకొండ: అనారోగ్యానికి గురై అనంతపురంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఎంబిసి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జోగి వెంకటేష్‌ను శుక్రవారం ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

పరిటాల సునీతకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర-రాప్తాడు: హిందూపురం పార్లమెంట్ బీసీ సాధికారత ఉప్పర/సగర కమిటీ రాష్ట్ర సభ్యుడుగా గోపాలకృష్ణ, జిల్లా అధ్యక్షుడుగా వెంకటనారాయణ, ధర్మవరం నియోజకవర్గం కృష్ణయ్య, సభ్యులు సురేష్, రాప్తాడు నియోజకవర్గం అధ్యక్షుడుగా కొత్తపల్లి ఉప్పర నరేష్ నియమితులైన సందర్భంగా శుక్రవారం మాజీ మంత్రి పరిటాల సునీత, టీడీపీ అధికార ప్రతినిధి పరిటాల శ్రీరాంలకు నగరంలోని వారి నివాసం వద్ద శుక్రవారం కలిసి కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. సగర ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ గుంటల శ్రీకాంత్ , జిల్లా సగర సాధికార అధ్యక్షుడు సగర రవిచంద్ర, యు.రామచంద్రప్ప, యు. ఆంజనేయులు, యు.ఏకాంత్ ఓబులేసు, రాము తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్ బియ్యం స్వాధీనం

విశాలాంధ్ర-రాప్తాడు: పేదలకు పంపిణీ చేయాల్సిన పీడీఎస్ బియ్యం లారీలో అక్రమంగా తరలిస్తుండడంతో శుక్రవారం ఉదయం పట్టుబడ్డాయి. పక్కా సమాచారం రావడంతో విజిలెన్స్ సీఐ సాయిప్రసాద్, డీసీటీఓ విజయలక్ష్మి, సీఎస్డీటీ జ్యోతి సంయుక్తంగా 44వ జాతీయ రహదారి రాప్తాడు వై జంక్షన్ సమీపంలో తనిఖీలు చేపట్టారు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు వెళ్తున్న లారీలో వున్న సరైన రికార్డుల్లేని 50కేజీలున్న 470 బియ్యం ప్యాకెట్లు ఉండడంతో సీజ్ చేశారు. వాహనాన్ని రాప్తాడు పోలీసు స్టేషనుకు తరలించారు. బియ్యం తరలిస్తున్న వారిపై కేసు 6-ఏ కేసు నమోదు చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపామని సీఎస్డీటీ జ్యోతి తెలిపారు.

అంత్యక్రియల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ కాపు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలపరిధిలోని గోడిసిలపల్లి గ్రామానికి చెందిన వైస్ ఎంపీపీ అనిత భర్త బసవరాజు అంత్యక్రియల్లో ప్రభుత్వ విప్, శాసన సభ్యులు కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. గొడిసెలపల్లి గ్రామంలో అశేష జనసంద్రంలో బసవరాజు అంత్యక్రియలు శుక్రవారం కొనసాగాయి. అంత్యక్రియలకు కాపు రామచంద్రా రెడ్డి హాజరై మృతుడి దేహానికి నివాళు లర్పించారు. వైస్ ఎంపీపీ భర్త బసవరాజు లేని లోటు తీరని లోటు అని, బసవ రాజు కుటుంబానికి ఎన్ని వెళ్లలా తోడుగా నిలుస్తామన్నారు. నియోజకవర్గ మండల, గ్రామ, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే ప్రభుత్వానికి బుద్ధి చెబుతారు

విశాలాంధ్ర విడపనకల్లు. వైసీపీ హయాంలో అన్ని రంగాల ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారని ఉరవకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆరోపించారు.అన్ని రంగాల ప్రజానీకం ఇబ్బందులువైసీపీ హయాంలో అన్ని రంగాల ప్రజానీకం ఇబ్బందులు పడుతున్నారు అని

శుక్రవారం విడపనకల్లు మండలంలోని చీకలగురికి గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అరాచకపాలనపై వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని జోస్యం చెప్పారు. ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారని విమరించారు. తేదేపా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు హనుమంతు కన్వీనర్ గిడ్డమారయ్య. కొత్తపల్లి విక్రమ్ సర్పంచులు బోయ చంద్రశేఖర్ తిప్పరెడ్డి. తిమ్మరాజు. రాజస్వామి. జనార్దన్. నాయుడు. ఉండబండ వన్నూరు స్వామి కంద్యాల నారాయణ స్వామి రేగటీ నాగరాజు తేదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ సీనియర్ నేత రుద్రప్ప కన్నుమూత

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: అనంతపురం జిల్లా సిపిఐ సీనియర్ నేత శెట్టూరుకు చెందిన చెట్ల రుద్రప్ప (96) అనారోగ్యంతో శుక్రవారం మధ్యాహ్నం కన్నుమూశారు. కొంతకాలంగా వయోభారంతో అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తన ఇంట్లో కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు ఆయన మృతి పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులంతా సంతాపం ప్రకటించారు 1952లో భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకుని నాటి అగ్ర నాయకత్వం సూచనల మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గంలో సిపిఐ విస్తరణ కోసం అనేక సభలు సమావేశాలు నిర్వహించి పార్టీ నిర్మాణం చేసినట్లు స్థానిక నాయకులు తెలిపారు రాయలసీమకు కృష్ణా నది జలాలు మళ్లించాలని చేసిన ఉద్యమంలో రుద్రప్ప విరివిగా పాల్గొనేవారిని పేదలకు భూ పంపిణీ చేయడానికి చేపట్టిన ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొని అనేకమంది పేదలకు భూ పంపిణీ కార్యక్రమంలో తనదైన ఉద్యమాలు చేశారు సిపిఐ ఉద్యమాల్లో పాల్గొని నెలరోజుల పాటు జైలు జీవితం గడిపిన రుద్రప్ప చివరి వరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలపట్ల విధేయుడిగా పనిచేశారు శెట్టూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ గా పనిచేసే పేదల పట్ల తన నిజాయితీ నిబద్ధతగల పనులు చేపట్టి మన్ననలు పొందారు ఈయన కుమారుడు చెట్ల ఈరన్న విశాలాంధ్ర విజ్ఞాన సమితి బుక్ హౌస్ లో ఉద్యోగిగా చేరి కమ్యూనిస్టు సిద్ధాంతాల కు అనుగుణంగా పనిచేసి, ఇటీవల పదవీవిరమణ పొందారు . ఈయన మనవడు ప్రవీణ్ కూడా ఇప్పటికీ విశాలాంధ్ర బుక్ హౌస్ లో పనిచేస్తున్నడం విశేషం.

ప్రముఖుల సంతాపం.....సిపిఐ సీనియర్ నాయకులు రుద్రప్ప మృతి పట్ల సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు జగదీష్, జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు సంజీవప్ప, తాలూకా కార్యదర్శి గోపాల్, సహాయ కార్యదర్శి మహదేవ్, వై. గోపాల్, మండల నాయకులు నర్సింహులు, నాగరాజు నాయక్, తిరుపాల్, ఆంజనేయులు, ఓంకార్, బుడెన్, మాజీ ఎంపీపీ గిరిజమ్మ, కుందుర్పి మండల సిపిఐ నాయకులు హరిదాసు, తదితరులు సంతాపం తెలిపారు. శనివారం శెట్టూరు మండల కేంద్రంలో రుద్రప్ప అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ప్రజలంటే ప్రభుత్వానికి బాధ్యలేదు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: అనంతపురం జిల్లాలో జరుగుతున్న విద్యుత్ ప్రమాదాలపై ప్రభుత్వం నైతిక బాధ్యత వహించి ఉన్నత స్థాయి సమీక్షలు జరిపించాలని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం బొమ్మనహాళ్ మండల ంలోని దర్గాహొన్నూరు గ్రామంలో ఇటీవల జరిగిన విద్యుత్ ప్రమాదంలో మరణించిన కుటుంబాలను మాజీ మంత్రి

కాలవ శ్రీనివాసులు,మాజీ జెడ్పీఛైర్‌పర్సన్ పూలనా గరాజు, రాష్ట్ర తెలుగురైతు ఉపాధ్యక్షులు కొండాపురం కేశవరెడ్డిలు పరామర్శించారు. మృతి చెందిన ఒక్కొక్క కుటుంబానికి రూ. 25వేలు చెప్పిన లక్ష రూపాయలు అందించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో తాడిమర్రిలో విద్యుత్ వైర్లు తెగిపోతే ఉడత వల్ల తెగిపోయి చనిపోయారని, దర్గాహొన్నూరు గ్రామంలో పిచ్చుక వైరుపైన పడి చనిపోయారని ప్రభుత్వం చెబితే ఇలాంటి పిట్టకతలు అల్లుతుందన్నారు. బొమ్మనహాళ్, హీరేహాళ్ మండల కన్వీనర్లు బలరామిరెడ్డి, హను మం తరెడ్డి, తెదేపా నాయకులు తిమ్మరాజు, కొత్తపల్లి మల్లికార్జున, మాజీ సర్పంచ్ కేశప్ప, ఆనం దు, కొత్తపల్లి మహేంద్ర, సుదర్శన్, లాలెప్ప, రామస్వామి, ముక్కన్న, నాగరాజు పాల్గొన్నారు.

ఓటు నమోదు వేగవంతం చేయండి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండలం హవళిగి, గడేకల్ గ్రామ సచివాలయల్లో విడపనకలు వైస్ ఎంపీపీ కరణం పుష్పావతి భీమ్ రెడ్డి రాష్ట్ర నాయకులు భరత్ రెడ్డి అధ్యక్షతన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ నమోదు ప్రక్రియపై వివిధ గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ కరణం పుష్పవతి, భీమరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు భరత్ రెడ్డి మాట్లాడుతూ ఉరవకొండ నియోజకవర్గం పరిధిలో పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రక్రియలో ప్రతి పట్టభద్రుడు ఓటరు నమోదు చేసుకునేలా,ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పంచాయతీ కార్యదర్శులు సెక్రెటరీ సోమయ్య, సురేష్ బాబు, సర్పంచ్ రఘురామంలు, సుశీల, ఎంపిటిసిలు రాజమ్మ రాజశేఖర్, ఓబులేసు, వీఆర్వో రవితేజ, చత్రనాయక్, రంగస్వామి,

నీటి సమస్యకు ఆర్డీటి కృషి

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఆర్డిటి సంస్థ తమ వంతు కృషి చేసింది గురుకుల పాఠశాలలో తాగడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థులు పరిస్థితుల్ని గమనించి ఎస్సీ,ఎస్టీ ఫోరం జిల్లా కమిటీ ఆర్డిటి సంస్థ దృష్టికి తీసుకెళ్లగా సంస్థ చైర్మన్ తిప్పేస్వామి వెంటనే స్పందించి నీటి సమస్య పరిష్కారం కోసం కొత్త మోటర్ ను వివిధ సామగ్రిని కొనుగోలు చేసి శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఫోరం జిల్లా అధ్యక్షులు నెరమెట్ల ఎల్లన్న,బండారు రామాంజనేయులు,పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ రాజేష్,సభ్యులు రామాంజనేయులు,రాయంపల్లి సోమశేఖర్, ముష్టూర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్షణమే ప్రమాదాలకు కారణం

విశాలాంధ్ర-ఉరవకొండ: అపరిష్కృతంగా ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించడంలో సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని సిపిఐ పార్టీ ఎంపీటీసీ సభ్యులు వన్నూరు సాహెబ్ పేర్కొన్నారు. శుక్రవారం ఉరవకొండలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బొమ్మనహాలు మండలం దర్గా హొన్నూరు లో జరిగిన సంఘటన దురదృష్టకరమని, మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయలు పరిహారం అందించాలన్నారు. పట్టణంలోనే స్థానిక పాత స్టేట్ బ్యాంకు వెనుక భాగాన విద్యుత్ తీగలు కిందకి వేలాడుతున్న విద్యుత్ స్తంభాలు శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ వాటిని మరమ్మత్తులు చేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ట్రాన్స్ఫర్లు వద్ద కనీస రక్షణ కూడా లేకపోవడం దురదృష్టకరమన్నారు. విద్యుత్ అధికారుల పర్యవేక్షణ కొరవడంతోనే తరచూ ప్రమాదాలు జరిగి ప్రజలు చనిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు స్పందించి శిథిలావస్థకు చేరుకున్న విద్యుత్ తీగలను స్తంభాలను తొలగించాలని ఆయన పేర్కొన్నారు.

జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-రాయదుర్గం: పట్టణంలోని ఎన్జీవో హోమ్ అతిథి గృహం నందు జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి నూతనంగా ఐదు మండలాల కొత్త సభ్యులు ఎన్నుకోవడం జరిగినది. కొత్తగా ఎన్నుకున్న సభ్యులతో ప్రమాణ స్వీకారం మహోత్సవం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఈశ్వరప్ప మాట్లాడుతూ నేషనల్ చైర్మన్ తూము రామచంద్ర నాయుడు ఆదేశాల మేరకు రాయదుర్గం పట్టణం నందు జాతీయ మానవ హక్కుల పరిరక్షణ ఐదు మండల అధ్యక్షులుగా నూతనంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. వారితో ప్రమాణస్వీకారం చేయించారు. కనేకల్ ప్రెసిడెంట్ బోయ వెంకటప్ప, కనేకల్లు డి ఎం నాగరాజు, బొమ్మనల్ వైస్ ప్రెసిడెంట్ కురబ శంకరప్ప, రాయదుర్గం టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిదిక్, బ్రహ్మసముద్రం మండలం ప్రెసిడెంట్ అనిల్ యాదవ్ ఎన్నుకోవడం జరిగింది అన్నారు. జాతీయ అధికార ప్రతినిధి కాంతి జాన్, వెస్లీ రాయలసీమ కన్వీనర్ ధ్వనిల్, అనంతపురం జిల్లా అధ్యక్షులు వై రాజశేఖర్ రెడ్డి, జిల్లా అడిషనల్ సెక్రెటరీ న్యాయవాది రాజశేఖర్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-గుంతకల్లు : రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం పట్టభద్ర ఉపాధ్యాయ ఓటర్ల నమోదు షెడ్యూల్ తక్కువ సమయాన్ని ఇవ్వడం ద్వారా పట్టభద్రులకు ఇబ్బందికరంగా మారిందని ఈ షెడ్యూల్ను మరికొంత పొడిగించాలని సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో సిపిఐ నియోజవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్ర ఉపాధ్యాయ ఓటర్ల నమోదుకు నాలుగు రోజులు మాత్రమే ఉండడంతో అనేకమంది పట్టభద్రులు ఉపాధ్యాయులు నమోదు చేసుకోవడానికి సమయాన్ని కోల్పోతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఇది గ్రహించి ఓటర్ల నమోదు షెడ్యూల్ను మరికొన్ని రోజులు పొడిగించాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా వార్డు సచివాలయాల బిఎల్వోలు కూడా నిర్లక్ష్యం వహిస్తున్నారని వారి పైన కూడా చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా సిపిఐ ,సిపిఎం ఎమ్మెల్సీ అభ్యర్థులు పోతుల నాగరాజును, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డిని గెలిపించాలని పట్టభద్ర ఉపాధ్యాయులను కోరారు. ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య ,ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీసీ కుల్లాయప్ప, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు వెంకట్ నాయక్, వినోద్ కుమార్ ,చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-రాయదుర్గం: కనేకల్ మండలంలోని బీసీ హాస్టల్ నూతన కార్యవర్గ సభ్యుల సమితి ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శాంతరాజు ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఆదేశాల మేరకు బీసీ హాస్టల్ నూతన కమిటీ ఏర్పాటు చేశామని తెలియజేశారు. బీసీ హాస్టల్ అధ్యక్షుడు వీకిల్, ఉపాధ్యక్షుడు సురేష్, కార్యదర్శి సురేందర్, సహకార దర్శి మల్లికార్జున, హాస్టల్ కార్యవర్గ సభ్యులుగా ధనంజయ, సుధీర్, యశ్వంత్, సంతోష్, బ్రహ్మయ్య, సతీషు, నగేష్, వన్నూరు స్వామి, రాకేష్, నీలెంద్ర, శివ ప్రసాద్, హరికృష్ణ, కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం తోటి విద్యార్థులతో విద్య బోధన మరియు భోజన వసతి పరిశుభ్రత గురించి, మరుగుదొడ్ల శుభ్రత గురించి తోటి విద్యార్థులతో చర్చించినారు. తోటి విద్యార్థుల యోగక్షేమాలు గురించి తెలుసుకున్నారు. బీసీ హాస్టల్లో అల్పాహారం తిని తోటి విద్యార్థులతోనే రాత్రి బస చేయడం జరిగిందని తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసుకున్న కార్యవర్గ సభ్యులు, విద్యార్థులు, ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు : మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్య లు పరిష్కరించాలని వామపక్ష కార్మిక సంఘాలు అయిన ఏఐటీయుసి సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. కొంతమంది

కాంట్రాక్టు కార్మికులకు రెండేళ్లుగా వేతనాలు ఇవ్వకపోవడంతో శుక్రవారం పారిశుద్ధ్య కార్మికులు ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఇద్దరు మహిళా కార్మికులు వేతనాలు ఇవ్వాలని క్రిమి సంహార మందు డబ్బాలతో కార్యాలయం ఎదుట బైఠాయించారు.దీంతో పోలీసులు, నాయకులు వారికి నచ్చజెప్పి డబ్బాలు తీసుకున్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న హామీ ఇవ్వడంతో నాయకులు ధర్నా విరమించారు.ఈ కార్యక్రమంలోఏఐటియుసి ,సిఐటీయూ నాయకులు వీరభద్రస్వామి,ఈశ్వరయ్య నాయకులు పాల్గొన్నారు.

మరుట్ల-2 కాలనిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర-కూడేరు: కూడేరు మండలం మరుట్ల-2 కాలని గ్రామంలో శుక్రవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ హాజరయ్యారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందు కృషి చేస్తామని తెలిపారు. ఎంపీపీ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ సుబ్బమ్మ, అగ్రి చైర్మన్ మేరీ నిర్మలమ్మ, నాయకులు మంజునాథరెడ్డి, రామచంద్రారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కాపాడండి

విశాలాంధ్ర-గుంతకల్లు : ప్రభుత్వ భూములను దోచేయడానికి భూ కబ్జాదారులు భూ రాబందుల రెచ్చిపోతున్నారని ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ప్లాట్లు వేసి కాజేయాలని ఆక్రమణలకు పాల్పడుతున్నారని సిపిఐ పట్టణ

కార్యదర్శి గోపీనాథ్ విమర్శించారు. శుక్రవారం డోన్ ముక్కల ఇందిరమ్మ కాలనీ సమీప ప్రాంతంలోని 563-బీ లో ప్రభుత్వ భూమిని సిపిఐ నాయకులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ మాట్లాడుతూ భూ రాబందుల చేతుల్లో ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఈ విషయంపై నేడు భూమిని సందర్శించడం జరిగిందని భూ కబ్జా కోరుల చేతుల్లోకి వెళ్లకుండా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే.దేవేంద్ర,ఏఐటియుసి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తలారి సురేష్,సిపిఐ నాయకులు నాగేంద్ర పాల్గొన్నారు.

అసోసియేట్ ప్రొఫెసర్లకు సిఏఎస్ ఇంటర్వ్యూలు

విశాలాంధ్ర -జేఎన్టీయూఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతి విశ్వవిద్యాలయం పరిపాలన భవన్లో శుక్రవారం అసోసియేట్ ప్రొఫెసర్లకు కెరియర్ అడ్వాన్స్మెంట్ స్కీం (సిఏఎస్) ఇంటర్వ్యూలను ఉపకులపతి జింక

రంగా జనార్ధన్, రాష్ట్ర గవర్నర్ నామిని, వివిధ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ నిర్వహించారు. ఉపకులపతి మాట్లాడుతూ.. మెకానికల్ ఒకరు, మ్యాథమెటిక్స ఇద్దరు, బయోటెక్నాలజీ ఒకరు, హ్యూమానిటీస్ ఒకరు, సివిల్ ఒకరు, కెమికల్ ఒకరిని ప్రొఫెసర్ గా ఇంటర్వ్యూలు చేపట్టి నట్లు తెలిపారు.రెక్టర్ విజయ్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సి. శశిధర్, డిఎపి డైరెక్టర్ వి. సుమలత, కేశవరెడ్డి, ఆర్ కిరణ్మయి, పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 05, నవంబర్ 2022

సత్యసాయి జయంతి వేడుకలు పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : సత్యసాయి 97వ జయంతి వేడుకలను అధికారులందరూ సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ హాల్ లో వేడుకలపై సమావేశం జరిగింది. సమీక్ష సమావేశంలో యస్ పి రాహుల్ దేవ్ సింగ్, జాయింట్ కలెక్టర్ టి యస్ చేతన్, ట్రస్టు సభ్యులు చలం, పుడా చైర్పర్సన్ లక్ష్మీనరసమ్మ జిల్లా అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15 నుంచి కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామన్నారు. రైల్వే స్టేషన్, బస్టాండ్ ప్రాంతాల్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలన్నారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని అవసరమైతే మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, పారిశుధ్యం పై చర్యలు తీసుకోవాలని, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని, వర్షం వచ్చిన ఎక్కడ నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిత్రావతి పరివాహక ప్రాంతంలో విద్యుత్ దీపాలంకరణ చేయాలని, రహదారుల మరమ్మత్తు పనులు చేపట్టాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, అధికారులను ఆదేశించారు. తాగునీటి ఏర్పాటు వైద్య సదుపాయాలు ఈనెల 12 కు పూర్తి చేయాలన్నారు. ఈనెల 18 నుంచి 24 వరకు ఉత్స వాలు జరుగుతాయన్నారు. ఈనెల 23న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పర్యటిస్తారన్నారు. ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ జయంతి వేడుకలకు 60 వేల మంది పైగా పర్యాటకులు భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు పటిష్ట చర్యలు తీసుకోవాలని,రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. 22 సత్యసాయి యూనివర్సిటీ స్నాతకోత్స వంలో ఇస్రో చైర్మన్ పాల్గొంటారన్నారు. 23న జరిగే జన్మదిన వేడుకలు ఘనంగా జరగడానికి ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డిఓ భాగ్యరేఖ, టూరిజం శాఖ అధికారి నాగేశ్వరరెడ్డి, విద్యుత్ శాఖ యస్ ఇ శర్వాన్,సోహల్ ఫారెస్ట్ డి ఎఫ్ ఓ శ్యామల,ఆర్ టి ఓ కరుణాకర్ రెడ్డి, డి ఆర్ డి ఏ పిడి నరసయ్య,డ్వామా పిడి రామాంజనేయులు,డి యం హెచ్ ఓ కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్లడ్ టెస్ట్ క్యాంపు

విశాలాంధ్ర-కదిరి: కదిరి పట్టణంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విద్యార్థులకు బ్లడ్ టెస్ట్ క్యాంప్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా కదిరి సిపిఐ డివిజన్ కార్యదర్శి

కది రెప్ప, కదిరి పట్టణ సీఐ మధు, సిపిఐ పట్టణ కార్యదర్శి లియాకత్, ఫీల్డ్ ఇంచార్జ్ బాలాజీ, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఉపేంద్ర,పాల్గొన్నారు, ఈ సందర్భంగా సీఐ మధు మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం మంచి ఆలోచన తీసుకొని విద్యార్థుల కోసం మంచి కార్యక్రమాన్ని తీసుకున్నారని స్వాతంత్రంలో ఉద్యమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఎన్నో రాజీలేని పోరాటాలు చేసి నిరంతరం పేద విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిస్వార్థంగా విద్యార్థుల కోసం పని చేయడం గర్వించ దగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో, నియోజవర్గ అధ్యక్షుడు టిప్పు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి జన, కార్యకర్తలు పండు రవి వెంకట గిరీష్ గణేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సంఘీభావం తెలిపిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నందు శుక్రవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి సవిత ఇంటిపై సిబిఐ అధికారులు దాడులు నిర్వహించారు. ఆమెకు సంఘీభావంగా సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు కలసి సంఘీభావం తెలుపుతూ ఒక మహిళ బీసీ నాయకురాలిపై సిబిఐ దాడు లు నిర్వహించడం దారుణమని,రోజురోజుకీ వైసిపి ప్రభుత్వం యొక్క అరాచ కాలు ఎక్కువ అవుతున్నాయని,తెలుగుదేశం పార్టీలో రాజకీయంగా

ఎదుగుదల ఉద్దేశాన్ని తట్టుకోలేక సవిత ఇంటి మీద సిబిఐ దాడులు నిర్వహించడం దారుణమైన సంఘటనభావిస్తు న్నామని, రాష్ట్రంలో సిబిఐ, ఏసిబి,పోలీస్ కేసులు ఎక్కువ ఉన్నాయని,రాజకీయాన్ని ఎక్కువ వ్యవస్థల ద్వారా పోలీస్ వ్యవస్థల ద్వారా నిర్బంధం చేస్తున్నారని వీటి పద్ధతి మంచిది కాదని ఆయన తెలిపారు.

రెజ్లింగ్ క్రీడాకారులకు ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-పరిగి: నవంబర్ నెల 24వ తేదీన ఉత్తరప్రదేశ్లోని అయోధ్యలో

జరగనున్న జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలలో పాల్గొంటున్న 8 మంది క్రీడాకారులకు 12 వేల రూపాయల విలువచేసే చెక్కునుదివ్య ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ తరఫున ట్రస్ట్ చైర్మన్ పరిగి వేణుగోపాలరావు, స్థానిక తహసీల్దార్ సౌజన్య లక్ష్మి, ఎస్సై నరేంద్ర చేతుల మీదుగా అందజేశారు. ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయస్థాయిలో బాగా రాణించి మండల ఖ్యాతిని ఇనుమడింప చేయాలని అన్నారు. అనంతరం జీవితకాల హామీలో భాగంగా ప్రాథమిక వైద్య కేంద్రం నందు ప్రాథమిక వైద్యాధికారి నవీన సమక్షంలో గర్భిణులకు,వారి సహాయకులకు భోజన వసతిని కల్పించారు.

మానవత్వం చాటిన తలుపుల వాలంటీర్లు

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మేజర్ పంచాయతీలో ఉన్న ప్రకాష్ నగర్ చెందిన వాలంటీర్లు చిన్నఅంజి భాను ఇద్దరు వాలంటీర్లు మానవత్వం చాటనారు. వీరి పరిధిలో ఉన్న స్వాతి పోగుల బాలప్ప అనారోగ్యంతో కడప హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. వాలంటీరు చిన్న అంజి తన సొంత ఖర్చులతో కడపకు వెళ్లి అతనికి రావలసిన పెన్షన్ అందజేశారు. అదే విధంగా తిరుపతిలో శ్రీరాములు చికిత్స పొందుతున్న సమయంలో వారి పరిధిలో ఉన్న వాలంటీర్ భాను తన సొంత ఖర్చులతో తిరుపతికి వెళ్లి పెన్షన్ అందజేశారు. మండల ప్రజలు వీరికి అభినందనలు తెలియజేశారు.

బెట్టింగ్ రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్త చెరువులోనే దర్గా ప్రాంతంలో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్టు సిఐ జయనాయక్, ఎస్ఐ లింగన్న తెలిపారు. కొత్తచెరువుకు చెందిన ఇర్ఫాన్ ఈ బెట్టింగులు నిర్వహిస్తు న్నారని సమాచారం అందడంతో దాడులు నిర్వహించారు. ఇండియా,బంగ్లా దేశ్ ఈ మ్యాచ్ కు బెట్టింగ్ ఆడుతుండగా అతనితోపాటు శ్రీనాథ్,చెన్నయ్య, అమర్నాథ్ ను అరెస్టు చేసి వీరి వద్ద నుండి ఒక లక్ష రెండు వేల రూపాయలు ఒక సెల్ ఫోన్ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వీరి పైన కేసు నమో దు చేసి కోర్టుకు హాజరపరిచినట్టు వారు తెలిపారు. పోలీసులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులను పరిశీలిన

విశాలాంధ్ర-రొళ్ల: మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను క్షేత్రస్థా యిలో ఏపీడీ లక్ష్మీనారాయణ,ఏపీవో నాగరాజు శుక్రవారం పరిశీలించారు. వారు కూలీలతో మాట్లాడుతూ కూలీలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ల కుండా స్థానికంగా ఉపాధి హామీ పనులు కల్పించాలన్నారు. ఒక రోజుకు కూలి 275రూ.గిట్టుబాటు అయ్యేలా కూలీలు ఎంత పని చేయాలి, అనే దానిపై అర్థం అయ్యే విధంగా క్షేత్రస్థాయి సిబ్బంది వారికి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా దొడ్డేరి గ్రామంలో జరుగుతున్న ఫారంపాండ్ పనులను పరిశీలిం చారు. రైతులు నాటిన పండ్ల తోటల పెంపకం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఇంజినీరింగ్ అసిస్టెం ట్ శివప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు పాల్గొ న్నారు.

సీపీఐ మండల కార్యదర్శి తొలగింపు

విశాలాంధ్ర-సోమందేపల్లి: సోమందేపల్లి మండలంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శిగా పనిచేస్తున్న శీలా నారాయణస్వామిని పార్టీ నుంచి తొలగించినట్లు డివిజన్ కార్యదర్శి శ్రీరాములు పేర్కొన్నారు. డివిజన్ కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ మండల కార్యదర్శిగా ఉన్న షీలా నారాయణస్వామి పార్టీ ఆదేశా లను ధిక్కరిస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు కమిటీలో రుజువైనందున శుక్రవారం జరిగిన మండల కమిటీలో చర్చించి అతని తొలగించడం జరిగిం దని, కావున ఇప్పటినుంచి అతనికి పార్టీకి ఎటువంటి సంబంధాలు లేవని ప్రజలు గమనించాలన్నారు. సాయి నగర్ చాంద్ భాష, సుధాకర్, దామోదర్,బాబ్జాన్,వెంకీ పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే భవిష్యత్తు ఉంటుంది

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: కళాశాలలో చదివే ప్రతి విద్యార్థిని కష్టపడి ఇష్టపడి చదివితే మున్ముందు మంచి భవిష్యత్తు ఉంటుందని బెంగళూరు లైన్స్ క్లబ్ ఆఫ్ సమర్పన్ లయన్స్ కార్యదర్శి శశి వెంకట్ అధ్యక్షులు నాదెల అర్చన, క్లబ్బు జోన్ చైర్ పర్సన్ కీర్తి వినోద్, క్లబ్ నెంబర్ మాల జగన్నాథ్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం క్లబ్ తరఫున కంటి లోపం ఉన్నవారికి ఉచితంగా అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత నెలలో 400 మంది బాలికలకు కంటి వైద్యుట చికిత్సలను ఉచితంగా చేయడం జరిగిందన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు చందా నాగరాజు, కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ బండి వేణుగోపాల్, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

సీబీఐ దాడులు దారుణం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుగొండ నగర పంచాయతీ నందు శుక్రవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి సవిత ఇంటిపై సిబిఐ దాడులు నిర్వహించడం దారుణమని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బికే పార్థసారథి మరియు మాజీ పార్లమెంటు సభ్యులు నిమ్మల కిష్టప్ప పాత్రికేయులు సమావేశంలో మాట్లాడుతూ బీసీలను రాజకీయంగా అనుకుదొక్కడానికి పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకొని సిబిఐ దాడులు,ఏసీబీ దాడులు,పోలీస్ కేసులు పెట్టి మానసిక ధైర్యాన్ని కోల్పోయే విధంగా చేస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వంపై అన్యాయాలపై గళం విప్పే నాయకుల మీద పోలీసు దాడులు ఎక్కువయ్యాయని,చట్టపరంగా న్యాయ వ్యవస్థతో పోరాడి న్యాయం చేకూర్చుకుంటామని,అలాగే సవిత భర్త వెంకటేశ్వరరావు రైల్వే కాంట్రాక్టర్ అతను అవకతవకలు చేసి ఉంటే అతని మీద కేసులు పెట్టడం మరియు సిబిఐ ఎంక్వైరీ చేయవచ్చునని వెంకటేశ్వరరావు తప్పు చేశారని భావిస్తే సవితాను రాజకీయంగా వేధించడానికి ఈ కుట్రలన్నీ పన్నుతున్నారని నాయకులు సంయుక్తంగా పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. బీసీలను రాజకీయంగా అనుకుదొక్కడానికి వైసిపి ప్రభుత్వం చేస్తున్న పెద్ద కుట్రలో భాగమేనని తెలుగుదేశం పార్టీకి బీసీలు ఎప్పుడు వెన్నంటే ఉంటారని వారు తెలిపారు. సిపిఐ దాడులను పోలీస్ కేసులని నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, వ్యవస్థలను అడ్డం పెట్టుకొని తెలుగుదేశం పార్టీ నాయకులను వేధిస్తున్నారని వారు తెలిపారు. సవిత మాట్లాడుతూ బీసీలను రాజకీయంగా ఎదగనివ్వకుండా వ్యాపారాలు చేసుకోకుండా సిబిఐ దాడులు నిర్వహించడం అక్రమ కేసులు బనాయించడం వైసిపి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని ఆమె ధ్వజమెత్తారు. పెద్ద ఎత్తున ఆమెకు సంఘీభావం తెలుపుతూ వైసిపి ప్రభుత్వానికి మరియు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఐదు మండలాల నుంచి అనేక మంది కార్యకర్తలు వచ్చి తమ యొక్క సంఘీభావాన్ని తెలిపారు.

ప్రభుత్వ పశు వైద్యశాలలో నిర్లక్ష్యం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల పట్టణంలోని ప్రభుత్వ పశువైద్యశాలలో పశువైద్యాధికారి మరియు సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మండలంలో వందలాది పశువులు మృతి చెందుతున్నాయని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కొంతమంది రైతులు శుక్రవారం ఉదయం పశు వైద్య కేంద్రం ఎదుట ఆందోళనకు దిగారు, అలాగే గుమ్మయ్య గారి పల్లి గ్రామానికి చెందిన సుధాకర్ రెడ్డి తన కుక్కకు శరీరంపై రంధ్రాలు ఏర్పడి పురుగులు పడ్డాయని కొన్ని నెలలుగా తిరుగుతున్న పట్టించుకోవడంలేదని, పుట్టపర్తి, హిందూపురం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ పశు వైద్యశాలలో ఇలా నిర్లక్ష్యం చేస్తే ఎలా అని మండిపడ్డారు,అదేవిధంగా ఎడి శ్రీనివాసులుతో వాగ్వాదానికి దిగారు,తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని,పశువులు గొర్రెలు మృతి చెందుతున్న ప్రభుత్వం ద్వారా వస్తున్న మందులు ఇవ్వకుండా ప్రైవేటు మెడికల్ షాపులకు చీటీలు రాసి ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, అదే కొనసాగితే తాము జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు, ఏడి శ్రీనివాసులు సైతం అక్కడ పనిచేస్తున్న గంగాధర్ సక్రమంగా పనిచేయలేదని తాను కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారని అతనిని బదిలీ చేయించి మరొకరిని అతని స్థానంలో వేయించి మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని రైతులకు తెలిపారు.

గడపగడపకు వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-సోమందేపల్లి: మండల కేంద్రంలోని గీతా నగర్ లో శుక్రవారం పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా శంకర్ నారాయణ గీతానగర్లో పర్యటిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకుంటున్నాడు. అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందరివారు ఎవరైనా ఉంటే వెంటనే వారికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశిస్తున్నాడు. మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహా మూర్తి, మండల ఎంపీపీ గంగమ్మ వెంకటరత్నం,కన్వీనర్ నారాయణరెడ్డి, జడ్పీటిసి డిసి అశోక్, మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ వేణు,ఎంపీటీసీలు పూజారి ఈశ్వరయ్య, సాయిరాం ఆంజనేయులు,వెంకట్ నారాయణ రెడ్డి,వార్డ్ మెంబర్ లక్ష్మిరెడ్డి, జేరి రామంజి,వైసిపి నాయకులు ఎల్లారెడ్డి, డీలర్ బాబు,యూత్ నరసింహమూర్తి,కలర్ శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ జూలుకుంట రవీందర్ రెడ్డి, మండల సర్పంచులు వైసీపీ నాయకులు కార్యకర్తలు మండల అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు పనులను పరిశీలించిన జిల్లా పిడి

విశాలాంధ్ర-కొత్తచెరువు: మండల పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామ సమీపంలోని పొలాలకు వెళ్లే రహదారిని ఉపాధి హామీ పథకం కింద కూలీలు పనులు చేస్తుండగా ఆ పనులను జిల్లా ఉపాధి హామీ పిడి రామాంజనేయులు ఆకస్మికంగా శుక్రవారం తనిఖీ నిర్వహించారు. పొలాలకు వెళ్లే అందుకు దారి లేకపోవడంతో గ్రామంలోనే రైతులు కోరడంతో ఈ రోడ్డు పనులను చేయడం జరుగుతుందన్నారు. పనులను నాణ్యతగా చేయాలని ఆయన సూచించారు. గ్రామంలోనే జాబ్ కార్డు ఉన్న కూలీలు ఈ పనులను ఉపయోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వలసలు వెళ్లకుండా ఉండడానికే ఈపనులను పెట్టడం జరిగిందన్నారు. అర్హులైన రైతులకు ఉచితంగా పండ్ల మొక్కలు అందిస్తున్నందున వాటిని ఉపయోగించుకోవాలని రైతులకు సూచించారు. రైతులు సాగుచేసిన మామిడి చెట్లని పరిశీలించారు. ఏపీవో నాగిరెడ్డి,టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మట్కా రాయుళ్లు అరెస్టు

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణంలోని బెస్తవీధిలో మారుతీ అనే వ్యక్తి శుక్రవారం మట్కా ఆడుతున్నట్టు సమాచారం అందించడంతో ఎస్సై మహమ్మద్ రఫీ సిబ్బందితో దాడులు చేసి అతని వద్ద రూ.2,375 నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని వన్టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. వన్టౌన్ పోలీస్ స్టేషన్లో విలేకరులతో మాట్లాడుతూ మట్కా రాయడం చట్టరీత్యా నేరమని,ఇందుకు ప్రజలను నమ్మించి మోసం చేయడమేనని తెలిపారు. మద్యము,గుట్కా అమ్ముతున్న లేదా మట్కా రాస్తూ ప్రజలను మోసం చేస్తే చట్టరీత్యా చర్యలు గైకొనపడినని తెలిపారు. మద్యం విక్రయిస్తున్న దండే రామలింగయ్యను కూడా అరెస్టు చేసి అతని వద్ద 15 మద్యం బాటిలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. లింగశెట్టిపాళ్యం సంజయ్ నగర్లలో రూ.4,854 విలువచేసే గుట్కా ప్యాకెట్లు కూడా స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. డిఎస్పీ రమాకాంత్ సిఐ,ఎస్ఐ, సిబ్బందిలను అభినందించారు.

విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్ : పట్టణంలోని 12వ వార్డు లోని కోటలో గల మున్సిపల్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కుమారుడు సూర్య ప్రతాపరెడ్డి విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందజేశారు. పాఠశాలలోని 168 మంది విద్యార్థులకు నోర్సులు, పెన్నులు,అట్టలు, తదితర సామాగ్రిని ఎమ్మెల్యే కొడుకు సూర్య ప్రతాపరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. పాఠశాల హెచ్ఎం వహీదా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అదే వయసులో ఉన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కుమారుడు విద్యాసామాగ్రిని పంపిణీ చేయడం నిజంగా సంతోషించదగ్గ విషయమని తెలిపారు.

వాటర్ ప్లాంట్ను ప్రారంభం

విశాలాంధ్ర-లేపాక్షి: మండల పరిధిలోని సిరివరం పంచాయతీలోని గోపి దేవరపల్లి లో ఎంపీపీ నిధుల నుండి ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ ను

ఎంపీపీ వెంకటరత్నమ్మ శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలోని వాటర్ ప్లాంట్ లో ప్రత్యేక పూజలు నిర్వహించే ప్లాంట్ నుండి మోటార్ బటన్ నొక్కి గ్రామస్తులకు శుద్ధి జలాలు అందించారు. అనంతరం వైయస్సార్సీపి కన్వీనర్ నారాయణస్వామి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సమయంలో వాటర్ ప్లాంట్ లేక ఫ్లోరైడ్ సమస్యతో బాధపడుతున్నట్టు గ్రామస్తులు తెలుపగా హామీని ఈరోజు పూర్తిచేసి నిరంతరం ప్రజలకు ఉపయోగపడే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. గ్రామస్తులు ఈ వాటర్ ప్లాంట్ సద్వినియోగం చేసుకొని ఈ మినరల్ వాటర్ ఉపయోగించుకోవాలన్నారు. భవిష్యత్తులో మరికొన్నిచోట్ల ఈ వాటర్ ప్లాంట్ నిర్మాణాలకు కృషిచేసి వాటిని కూడా పూర్తి చేసి ప్రజలకి అందజేస్తామని ఆయన తెలిపారు. మండల పరిషత్ కు వచ్చే నిధులలో గ్రామీణ ప్రాంతాలకు పెద్దపీట వేసి వసతులను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం ఎంపీపీ కి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి. వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి. లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ . సీనియర్ నాయకుడు ప్రభాకర్ గౌడ్ మంజు బాలు మూర్తి తిప్పన్న మాధవి ప్రజా ప్రతినిధులు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

సీబీఐ దాడులను ప్రభుత్వానికి అంటగట్టడం తగదు

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణము నందు శుక్రవారం ఉదయం

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవిత ఇంటిపై సిబిఐ అధికారులు దాడులు నిర్వహించడం ఆ దాడులను వైసిపి ప్రభుత్వం చేయిస్తుందని వైసీపీ ప్రభుత్వానికి అంటగట్టడం సిబిఐ అన్నది సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ అనే సంస్థ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉంటుందని,కావున అది రాష్ట్ర ప్రభుత్వము యొక్క ఆధీనంలో ఉండదని, అటువంటి దాడులు చేయించడం వైసీపీ ప్రభుత్వానికి కర్మేమీ పట్టలేదని పెనుకొండ ఎమ్మెల్యే మాల గుండ్ల శంకర్ నారాయణ పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు.

హంద్రీనీవా నీరు ప్రతి ఎకరాకు ఇవ్వాలి

విశాలాంధ్ర-కదిరి: కదిరి తాలుకా పరిధిలో ఉన్న అన్ని మండలకు హంద్రీ నీవా నీరు అందించి సహకరించాలని సీపీఐ తాలుకా కార్యదర్శి కదిరప్ప కోరారు. శుక్రవారం సీపీఐ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కదిరి డివిజన్వ్యాప్తంగా 20 సంవత్సరాల నుండి వరస కరువులు అతివృష్టి అనావృష్టి తో రైతులు దిక్కుతోచనిస్థితిలో ఉన్నారని హంద్రీనీవా నీరు ప్రతి ఎకరాకు అందిస్తామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు ఒక్క సారి ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. పాలకులు గద్దనెక్కాక వాటి సంగతి మరచి కేవలం ప్రచార ఆర్భాటంలో కొనసాగడం సరి కాదని తెలిపారు. రైతుల కష్టాలు కన్నీళ్లు దృష్టిలో ఉంచుకుని రైతులకు న్యాయం చెయ్యక పోతే విడతల వారీగా పోరాటాలు చేయడానికి వెనుకాడమని తెలిపారు.

పంజాబ్ రాష్ట్రంలో యువకుడు మృతి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని యాదవ వీరికి చెందిన విశ్రాంత సైనికుడు సాకే వెంకటరాముడు కుమారుడు వేణు (18) పంజాబ్ రాష్ట్రంలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ కాలేజీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. గత నెల 26న బైక్ లో వెళ్తూ అదుపుతప్పి తీవ్రంగా గాయపడి అక్కడే ఆసుపత్రిలో గురువారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. పంజాబ్లో పోస్టుమార్టం అయిన తర్వాత ధర్మవరానికి మృతదేహాన్ని తీసుకొస్తున్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. అనుకోని ఈ ప్రమాదం వల్ల కుమారుని కోల్పోయిన ఘటన కుటుంబాన్ని కలచివేసింది.

పంట నమోదు వివరాలను సరిచూసుకోండి

విశాలాంధ్ర - అగళి : ఖరీఫ్ సీజన్లో పంట సాగు చేసిన రైతుల వివరాలను ఆయా గ్రామ సచివాలయంలో ప్రదర్శించామని వాటి వివరాలు సక్రమంగా ఉన్నాయా లేదో సరి చూసుకోవాలని ఏవో శేఖర్ నాయక్ తెలిపారు. మండల పరిధిలోని హుళ్లేకేరా,దేవరహళ్లీ గ్రామంలో శుక్రవారం వ్యవసాయ సహాయ సలహా కమిటీ సమావేశం జరిగింది. శేఖర్ నాయక్ మాట్లాడుతూ రైతులు సాగుచేసిన పంటల వివరాలను వ్యవసాయ క్షేత్ర సహాయకులు ఈక్రాప్ బుకింగ్ చేసారని,ప్రస్తుతం ఆయా గ్రామ సచివాలయంలో నోటీసు బోర్డులో వివరాలను ప్రదర్శించామని,అందులో ఏవైనా తప్పులు ఉంటే సరి చేసుకోవాలని ఆయన సూచించారు. రైతులు చేర్పులు మార్పులు ఉన్నట్టయితే సంబంధిత వ్యవసాయ క్షేత్ర సహాయకుల తో సంప్రదించి సరిచేసుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతులకు సేంద్రియ ఎరువుల వాడకంపై పలు సలహాలు సూచనలు అందించారు. అదేవిధంగా ఉద్యాన పంట సాగులపై హార్టికల్చర్ రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు హార్టికల్చర్ అసిస్టెంట్ సాయినాథ్ పాల్గొన్నారు.

నేరస్తులను పట్టుకొంటాం

విశాలాంధ్ర-పుట్టపర్తి: పట్టణంలో వరస చోరీలకు పాల్పడిన నేరస్తులను త్వరలో పట్టుకొని చట్టం ముందు నిలబెడతామని అదనపు యస్ పి రామకృష్ణ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన స్టేట్ బ్యాంక్ ఎదురుగా గల చోరీకి గురైన సాయి తేజ మెడికల్ షాపును పరిశీలించారు. మంగళవారం రాత్రి పట్టణంలో వరుసుగా మూడు దుకాణాల్లో చోరీలు జరిగిన సంగతి విధితమే. అదనపు యస్ పి మాట్లాడుతూ ప్రత్యేక టీం ను ఏర్పాటు చేసి తొందరగా నేరస్తులను పట్టుకొంటామన్నారు. చోరీకి గురైన షాపు యజమానులతో వివరాలు అడిగి తెలుసుకోన్నామన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజలలో అపద్రతా భావం నెలకొనకుండా రాత్రిపూట గస్తి పెంచాలని సిఐ బాలసుబ్రమణ్యం రెడ్డిని ఆదేశించామన్నారు. మానవ వనరులను వినియోగించుకొని భద్రత పెంచి ఇలాంటి సంఘటనలు అరికట్టాలని సిఐ కి సూచించామన్నారు. సిఐ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టు రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం

విశాలాంధ్ర -బత్తలపల్లి: పట్టు సాగు చేసిన రైతులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని పట్టు పరిశ్రమ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. శుక్రవారం మండలంలోని మాల్యవంతం గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో రాష్ట్రీయ కృషి యోజన పథకం కింద వైఎస్సార్ పట్టుబడి రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా శాస్త్రవేత్తలతో పాటు శ్రీసత్యసాయి పుట్టపర్తి జిల్లా సెరికల్చర్ అధికారి పద్మమ్మ, బత్తలపల్లి ఏఓ ఓబిరెడ్డి, సెరికల్చర్ ధర్మవరం అధికారి దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి వీరభద్రాలయ సమీపంలో నిర్మిస్తున్న అన్నదాన భవన నిర్మాణానికి పలువురు దాతలు ఆర్థిక సాయం అందజేశారు .చిలమత్తూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి కమిటీ సభ్యులకు 20వేల రూపాయలు అందజేశారు. అదేవిధంగా చిలమత్తూరు మండల పరిధిలోని బలిజపల్లికి చెందిన రాజారెడ్డి పదివేల రూపాయలు అందజేశారు. దేమకేతేపల్లికి చెందిన వ్యాపారి నరేంద్ర 10 వేల రూపాయలను, చిలమత్తూరు కు చెందిన ఈడిగ సూర్యనారాయణ పదివేల రూపాయలను భవన నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. వైఎస్ఆర్సిపి నాయకుడు రామకృష్ణారెడ్డి భవన నిర్మాణ కమిటీ సభ్యులు రామాంజనేయులు, రాంప్రసాద్ ,ఆంజన రెడ్డి, వెచ్చం రవీంద్రనాథ్, నాగరాజ్ యాదవ్ ఉన్నారు.

అవినీతిని పారద్రోలటానికి సహకారం అవసరం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: అవినీతిని పారద్రోలండం లో ప్రజల సహకారం ఎంతో అవసరమని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సంజీత్ కుమార్ డేబ్ నాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కాయగూరల మార్కెట్ వద్ద గల ప్రధాన ఎస్బిఐ శాఖలో, పట్టణంలోని మూడు బ్రాంచ్ల మేనేజర్లు ఉద్యోగస్తులతో కలిసి"అవినీతి నిర్మూలన పై అవగాహన కార్యక్రమ ర్యాలీని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ర్యాలీ పట్టణ పురవీధుల గుండా నినాదాలతో వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రధాన ఎస్బిఐ శాఖ బ్రాంచ్ మేనేజర్ సురేష్ బాబు, మూడు బ్రాంచ్ల మేనేజర్లు మంజుబుల్ రెహమాన్, అజమత్ భాష, సూర్య లతోపాటు అధిక సంఖ్యలో బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.